రామ్ చంద్ర వర్మ

వర్సెస్

శ్రీ జగత్ సింగ్ మరియు ఇతరులు

జనవరి 30, 1996

[K. రామస్వామి, S. సఘీర్ అహ్మద్

మరియు G. B. పట్టనాయక్, న్యాయమూర్తులు]

*సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908:*

*ఆర్డర్ 21 రూల్ 97 – రాజీ డిక్రీ – అమలు చేయుట గురించి – కక్షిదారు స్వాధీనములో వున్నట్లుగా గుర్తించబడింది – అతను స్వాధీనము నుండి తొలగించబడినప్పుడు తన యొక్క అన్యాయమైన స్వాధీనతను రక్షించుకొనుటకు అర్హుడే – కక్షిదారు స్వతంత్రముగా తన స్వాధీనతను గురుంచి దరఖాస్తు నివేదించుటకు అర్హుడే – ఆ కక్షిదారు అతని స్వాధీనములో వున్న ప్రాంగణము నుండి న్యాయ సమ్మతము కాకుండా అందు నుండి తొలగించకూడదు.*

సివిల్ అప్పీలు న్యాయపరిధి: సివిల్ అప్పీల్ నెం. 3227/1996.

సిక్కిం ఉన్నత న్యాయస్థానము యొక్క C.F.A.నెం.1/1991 నందు 16.08.93 నాడు వెలువరించబడిన తీర్పు మరియు ఉత్తర్వుల నుండి ఈ అప్పీల్ దాఖలు చేయబడినది.

అప్పీలుదారు తరపున: ఎ.ఎస్.భస్మే.

ప్రతివాదుల తరపున: జి.ఎస్.ఛటర్జీ.

న్యాయస్థానము ఈ క్రింది తీర్పు ప్రకటించింది:

24-5-1994 నాడు 3వ ప్రతివాదికి నోటీసు పంపినప్పటికి కూడా, ఇంత వరకు తిరుగు రశీదు రాలేదు. అందువలన 3వ ప్రతివాదికి నోటీసు అందినట్లుగా భావించడమైనది. 1 మరియు 2వ ప్రతివాదులు జి.ఎస్. చటర్జీ గారిచే ప్రాతినిధ్యము వహించబడినారు.

అనుమతి మంజూరు చేయబడినది.

సమయము నందు అద్దె చెల్లించకపోవుట, వేరొకరికి అద్దెకు ఇచ్చుట మరియు వ్యక్తిగత అవసరములు అను మూడు ఆధారములపైన ప్రతివాది, అద్దెదారుడు అయిన హర్కెష్ రాయ్ అగర్వాల్ ను తొలగించుటకై దావా నెం.19/1975 ను 19-5-1975 నాడు దాఖలు చేసినాడు. ఆ దావా 25-8-1975 నాడు కొట్టివేయబడినది. తిరిగి 25-9-1975 నాడు అవే ఆధారములపైనా మరలా వేరొక దావా దాఖలు చేయబడింది. తిరిగి ఈ దావా కూడా కొట్టివేయబడింది. అప్పీలు విచారణ కాలమందు హరికేశ్ రాయ్ మరియు ప్రతివాది ఈ విషయము రాజీ పడినారు. 26-11-1981 నాటి రాజీ డిక్రీ అనుసారము హరికేశ్ రాయ్, అప్పీలుదారు ఆధీనములో వున్న ఒక గదిని అప్పగించుటకు ఒప్పుకున్నాడు. ఎప్పుడైతే అమలు కోసము ప్రయత్నించినారో అప్పుడు అప్పీలుదారు అట్టి అమలును ప్రతిఘటించినాడు, అప్పుడు ఒక దరఖాస్తు CPC యొక్క ఆర్డర్ 21 రూల్ 97 ని అట్టి ప్రతిబంధకాన్ని తొలగించుటకు దాఖలు చేసినారు మరియు అట్టి దరఖాస్తును అమలుపరచు న్యాయస్థానము అనుమతించింది. దాని పైన దాఖలు చేయబడిన అప్పీలును ఉన్నత న్యాయస్థానము F.A.1/91 లో ఆగష్టు 16, 1983 నాడు కొట్టివేసింది. అందువలన ప్రత్యేకమైన అనుమతి ద్వారా ఈ అప్పీల్.

ఇప్పుడు ప్రశ్న ఏమంటే – హరికేశ్ రాయ్ అగర్వాల్ మరియు ప్రతివాదుల మధ్య కుదిరిన రాజీ డిక్రీకి అప్పీలుదారు కట్టుబడి వుండాలా? నిర్ధారించబడిన న్యాయ సూత్రములు ఏమంటే తొలగింపుకు సంబంధించిన షరతులు అన్నీ ఋజువు అయితే తప్ప, రాజీ ద్వారా తొలగింపునకు పొందిన డిక్రీ చెల్లుబాటు కాదు. అదే కాక, ఇట్టి ఆస్తి నలుగురు వ్యక్తులకు చెందుతుంది మరియు అందు ముగ్గురు సోదరులు, వారి భాగస్వామ్యమునకు ముందే, అప్పీలుదారు 15’ x 30’ కొలతలు గల గది అద్దెదారుగా వున్నాడు అని వొప్పుకున్నారు, మరియు సమ్మతించినట్లుగా అది లుంకరన్ సింఘి భాగానికి కేటాయించబడింది. పైన

ఉదహరించిన సహ యాజమానుల వొప్పుకోలు దృష్ట్యా, ఎవరైతే ఉమ్మడి ఆసక్తి కలిగి ఉండి, తమ ఆసక్తికి వ్యతిరేకంగా వొప్పుకోలు చేసినందు వలన, ఇక్కడ అవసరమైన ముగింపు ఏమంటే, అప్పీలుదారు 15' x 30' కొలతలు గల ప్రాంగణానికి స్వతంత్రంగా, కిరాయిదారు   అనుభవములో వున్నాడు.

రాజీ డిక్రీ నందు, చివరిగా, ఉన్నత న్యాయస్థానము, అప్పీలుదారు ఆధీనములో గల ప్రాంగణ అనుభవాన్ని అనుమతించింది. అప్పీలుదారు అనుభవుములో ఉన్నందు వలన అతను తన యొక్క  చట్టవ్యతిరేకమైన అనుభవాన్ని సంరక్షించుకొనడానికి మరియు అమలుపరుచు కార్యవర్తనములను వ్యతిరేకించుటకు అర్హుడు మరియు అతడు స్వతంత్రముగా తన యొక్క అనుభవాన్ని రక్షించుకొనుటకు అతను ఆర్డర్ 21 రూల్ 97 ప్రకారము దరఖాసు చేసుకొనుటకు కూడా అర్హుడే.  అతని అనుభవములో ఉన్న కారణం దృష్ట్యా, అతను హర్కెష్ రాయ్ అగర్వాల్ తరఫున లైసెన్స్ దారు అని అమలు పరచు న్యాయస్థానము నమోదు చేసిన నిర్ణయము ఏదైతే ఉన్నత న్యాయస్థానము చేత ధ్రువపరుచబడిందో అది స్పష్టంగా అన్యాయమైనది. కాబట్టి, అప్పీలుదారును, చట్టప్రకారము తప్ప మరే విధంగానూ ప్రాంగణము నుండి తొలగించరాదు అని మేము నిర్ణయించుతున్నాము. రాజీ డిక్రీ అమలు గురుంచి, ప్రతివాది హర్కెష్ రాయ్ అగర్వాల్ కు వ్యతిరేకంగా చట్ట ప్రకారము చర్యను తీసుకొనవచ్చును.

అప్పీలు ఆ విధంగా అనుమతించబడింది.  ఖర్చులు లేవు.

అప్పీలు అనుమతించబడింది.

అనువదించబడిన ఇంగ్లీష్ పుటలు: 2

అందుకు తెలుగు పుటలు:5

అనువాదకుడు: సత్యనారాయణ బివి